# బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి


రాచూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్‌షిండే


షిండేకు తిలకం దిద్ది సన్మానిస్తున్న మహిళ

- అండగా ఉంటా.. అభివృద్ధి చేస్తా..
- కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దు
- జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

మద్నూర్, నవంబర్ 23: బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని, అన్ని సమయాల్లో మీకు అండగా ఉంటూ నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్‌షిండే అన్నారు. మండలంలోని రాచూర్, చిన్న ఎక్లారా, కొడిచిర, మద్నూర్ గ్రామాల్లో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజ లను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందా యని, ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఎవరో వచ్చి ఏదో చెబుతారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. నిత్యం నియోజకవర్గ ప్రజల మధ్యనే ఉండే తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. దశాబ్దా లుగా పాలించిన నాయకులు ఏం చేశారు..? బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో ఎంత అభివృద్ధి చేసిందో మీకు తెలుసని అన్నారు. తాము చేసిన పనులన్నీ మీ కండ్ల ముందే ఉన్నాయని, ఆశీర్వదించి గెలి పిస్తే.. మరింత అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. కేసీ ఆర్ మూడోసారి సీఎంగా ప్రమాణస్వీకారం చేయగానే పింఛన్, రైతుబంధును దశల వారీగా పెంచుతారని చెప్పారు. రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం సర ఫరా చేస్తామని తెలిపారు. గ్యాస్ సిలిండర్‌ను రూ.400కు అందజేస్తామని అన్నారు. గ్రామాల వారీగా చేసిన అభి వృద్ధి పనులను ఎమ్మెల్యే షిండే ఆయా గ్రామాల ప్రజలకు వివరించారు. ప్రజలందరూ ఆలోచించి కారు గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని, కేసీఆర్‌ను మరో సారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఎమ్మెల్యే షిండేకు అన్ని గ్రామాల్లో మహిళలు మంగళ హారతులు పడుతూ.. తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బన్సీపటేల్, ఎంపీపీ లక్ష్మీబాయి, సొసైటీ చైర్మన్ శ్రీనూపటేల్, సర్పం చుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దరాస్ సురేశ్, గఫర్, ఆత్మ కమిటీ చైర్మన్ కొండా గంగాధర్, సొసైటీ మాజీ చైర్మన్లు పాకల విజయ్‌కుమార్, పండిత్ రావు పటేల్, నాయకులు కుషాల్, సాయిలు, హన్మాండ్లు, రాజు, గోపి, దేవీదాస్, నాగేశ్, సాయి, సుధీర్, రవి తదితరులు పాల్గొన్నారు.


మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

# నమూనా బ్యాలెట్ ద్వారా కారు గుర్తు వివరిస్తూ

## బీఆర్ఎస్ అభ్యర్థి షిండే గెలుపుకోసం గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


నర్వ గ్రామంలో నమూనా ఈవీఎంతో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం


పిట్లంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ కవిత, ఏఎంసీ చైర్‌పర్సన్ సావిత్రి తదితరులు

నిజాంసాగర్/ పెద్దకొడప్‌గల్/ పిట్లం, నవంబర్ 23: నిజాంసాగర్ మండలం లోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారాన్ని నిర్వహిస్తు న్నారు. నమూనా ఈవీఎంతోపాటు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటి వరకు ప్రవేశపె ట్టిన సంక్షేమ పథకాలు, మరో మారు అధికారంలోకి వస్తే చేపట్టనున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తున్నారు. సీనియర్ నాయకులు దుర్గారెడ్డి, అన్నారం వెంకట్రాంరెడ్డి, వైస్ ఎంపీపీ మనోహర్, నాయకుడు బాబర్‌తోపాటు ఖాసీంసాబ్, విఠల్‌రెడ్డి, మౌలానా, సర్దార్ మల్లూర్ తండాలో ఇంటింటికీ తిరు గుతూ ఎన్నికల ప్రచారం చేశారు. నర్వ గ్రామంలో నాయకులు నర్సింహులు, రాజే శ్వర్‌గౌడ్, రాములు, గొల్ల రాజు తదితరులు కారు గుర్తుకు ఓటేసి షిండేను గెలిపిం చాలని అభ్యర్థించారు. జక్కాపూర్‌లో అంబేద్కర్ యువజన సంఘం మండల బాధ్యులు బేగరి రాజు, రమేశ్, సాయిలు, ప్రకాశ్ పలు దళిత కాలనీల్లో పర్యటిం చారు. దళితబంధు ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సాయం, దాని ద్వారా లబ్ధిపొం దిన వారి వివరాలను తెలియజేశారు. అచ్చంపేట, బూర్గుల్, కొమలంచ, నిజాం సాగర్ తదితర గ్రామాల్లో సైతం ప్రచారం కొనసాగింది. జుక్కల్ మండలంలో నాయకులు నీలూ పటేల్, మాధవ్‌రావు దేశాయ్, సాయాగౌడ్, గంగాధర్, శివా నంద్ తదితరులు ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి షిండేను గెలిపించాలని కోరారు.

పెద్దకొడప్‌గల్ మండలంలోని కాస్లాబాద్ గ్రామంలో సర్పంచ్ శోభా భుషప్ప పటేల్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. షిండేను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ప్రజా సంక్షేమమే బీఆర్ ఎస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సతీశ్ యాదవ్, భుషప్ప, సంగప్ప, హన్మాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పిట్లం మండలంలోని తిమ్మానగర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు విజయ్ ఆధ్వర్యంలో నమూనా బ్యాలెట్‌తో ఓటర్లకు అవగాహన కల్పించారు. వృద్ధులు, మహిళలకు కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్‌షిండేను గెలిపించా లని కోరారు. ఆయన వెంట డీసీసీబీ డైరెక్టర్ సాయిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పండరి, శ్రీకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు. బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు పిట్లంలో ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ కవిత, ఏఎంసీ చైర్‌పర్సన్ సావిత్రి తదితరులు ఓటర్లను కలుస్తూ.. కారు గుర్తుకు ఓటేసి హన్మంత్ షిండేను గెలిపించాలని కోరారు. సర్పంచ్ విజయలక్ష్మి, నాయకురాళ్లు మంజుల, సుజాత, రేఖ తదితరులు పాల్గొన్నారు.


పెద్దకొడప్‌గల్ మండలం కాస్లాబాద్‌లో ఈజీఎస్ పనుల వద్ద..


జుక్కల్‌లో..

## పోలీసుల కవాతు


పెద్దకొడప్‌గల్‌లో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 23: రాష్ట్రంలో ఈనెల 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మండల కేంద్రంలో పోలీసులు గురువారం కవాతు నిర్వహించారు. ఎన్ని కలు ప్రశాంత వాతావ రణంలో నిర్వహించేం దుకు ప్రజలందరూ సహకరించాలని బాన్సువాడ డీఎస్పీ జగన్నాథ్‌రెడ్డి కోరారు. పెద్ద కొడప్ గల్ పోలీస్‌స్టేషన్ నుంచి ప్రారంభమైన పోలీసుల కవాతు బస్టాండ్, గాంధీరోడ్, ఎస్సీ వాడ, తహసీల్ ఆఫీసు రోడ్డు, ప్రధాన చౌరస్తా వరకు చేరుకొని తిరిగి పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నది. కవాతులో బిచ్కుంద సీఐ క్రిష్ణ, పెద్దకొడప్‌గల్ ఎస్సై, ఏఎస్సైలు కోనారెడ్డి, రాములు, సిబ్బంది ఓం ప్రకాశ్, సాయిశివ, గోరి తదితరులు పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★I NAKKA SHAVITRI W/O NAKKA RAJESHWAR,H.NO:2-56/1,MOTHE VELPUR (M) NIZAMABAD (Dist), CHANGED MY NAME AS **NAKKA SAVITHRI**
**NTZ-318679**

**CHANGE OF NAME**

★I BEMANI DAYANAND S/O BEMANI BALRAJU,H.NO:5-86,UPPALWAI,(M)RAMAREDDY,KAMAREDDY (D),Changed My Surname/ Name As **BEEMANI DAYANAND S/O BEEMANI BALRAJ.**
**NTZ-318680**

**WANTED**

★**రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1)** శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
**NT-314461**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

**CHANGE OF NAME**

★**I, YOUSUF KHAN, S/o. Mohammed Rahman Khan,** R/o: 39-99, Sanjay Gandhi Nagar, Guburu Gutta, Quthbullapur (M), Medchal-Malkajgiri Dist., Hyd., T.S. has Changed My Name as MOHAMMED YOUSUF KHAN.
**NT-314974**

**CHANGE OF NAME**

★**I, RAHMAN KHAN, R/o: 39-99, Sanjay** Gandhi Nagar, Guburu Gutta, Quthbullapur (M), Medchal-Malkajgiri Dist., Hyd., T.S. has Changed My Name as MOHAMMED RAHMAN KHAN.
**NT-314974**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.